బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతకై రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్షం తీసుకువెళ్లాలి: సిపిఎం డిమాండ్

కోదాడ , ఆగస్టు 10 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల్లో , విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టబద్ధత కై రాష్ట్ర ప్రభుత్వం ఒంటరిగా కాకుండా అఖిలపక్ష పార్టీలతో ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మిట్ట గనుపుల ముత్యాలు అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు బీసీ సంఘాలు మేధావులు కవులు కళాకారులు విద్యార్థులు పాల్గొని రిజర్వేషన్ల చట్టబద్ధతకై ఉద్యమించాలని వారు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆర్డినెన్స్ తీసుకురాటం స్వాగతిస్తున్నామని ఆ రిజర్వేషన్లకు చట్టబద్ధతకై జరిగే పోరాటంలో అన్ని పక్షాల మద్దతును కూడగట్టాలని రాములు డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ అనేక మాయమాటలు చెప్పి బీసీలను మోసం చేస్తుందని ఆయన విమర్శించారు మోడీ బీసీ వాళ్ల. చాయ్ వాలా చెప్పుకుంటూ బీసీలను మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు బీసీలకు రిజర్వేషన్లు చట్టబద్ధతకై తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడం ద్వారా 42 శాతం రిజర్వేషన్లకు పూర్తిగా చట్టబద్ధత కల్పించబడుతుందని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీలు రిజర్వేషన్లు సాధించాలంటే పోరాటం మార్గం తప్ప మరో ఆయుధం లేదని ఆయన అన్నారు బీసీలలో ముస్లింలు ఉన్నారనే సాకుతో బిజెపి మతోన్మాద ప్రభుత్వం మతాల మధ్య విభజన సృష్టించి రిజర్వేషన్ల చట్టబద్ధతకు మోకాల అడ్డుతుందని ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కాంగ్రెస్ సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధతకై అఖిలపక్షం తో కేంద్రంపై తీవ్రమైన ఒత్తిడి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి స్థానిక ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం కావాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రజలందరూ రాజకీయాలకతీతంగా ఉద్యమాలు చేపట్టాలని వారు తెలిపారు తెలంగాణలో బీసీ రిజర్వేషన్ 42 శాతం సాధించేంతవరకు పోరాడాలని పిలుపు నిచ్చారు ఈ యొక్క రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి సిపిఎం సీనియర్ నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు సిపిఐ జిల్లా నాయకులు మేకల శ్రీనివాసరావు కోదాడ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఉయ్యాల నరసయ్య కోదాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఈదుల కృష్ణయ్య ప్రముఖ విద్యావేత్త చిన్ని బీసీ సంఘం నాయకులు డాక్టర్ బ్రహ్మం ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు చింతా బాబు మాదిగ ప్రముఖ విద్యావేత్త బడుగుల సైదులు బీసీ సంఘం నాయకులు సంగిశెట్టి గోపాల్ సామాజిక కార్యకర్త డాక్టర్ ములుగురి నాగరాజు బీసీ సంఘం నాయకులు బత్తుల ఉపేందర్ చింతలపాటి శ్రీను మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ కత్తి వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే సైదా వట్టేపు సైదులు సిపిఎం కోదాడ మండల కార్యదర్శి అలసగాని బ్రహ్మయ్య శ్రీను ముప్పాల కృష్ణమూర్తి సిపిఎం నాయకులు జంగంపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు ముద్దు బిడ్డ పుంజాల శివశంకర్ జయంతి వేడుకలు

కరీంనగర్, ఆగస్టు 10(వాయిస్ టుడే): దివంగత కేంద్ర మాజీ మంత్రి,బడుగు బలహీన వర్గాల దిక్సూచి జస్టిస్ పుంజాల శివశంకర్ 96 వ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బొమ్మకల్ లోని విద్యార్థి వసతి గృహంలో ఆయన చిత్రపటానికి మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు కుల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన మున్నూరు కాపు ముద్దు బిడ్డ పుంజాల శివశంకర్ అని, ఆయన ఆశయాలతో ముందుకు సాగుతూ మున్నూరు కాపు కార్పొరేషన్ సాధించుకోవాలని అన్నారు. మున్నూరు కాపు యువత ఐక్యంగా ఉండి కుల అభివృద్ధిలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు యువత కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, నాయకులు కళ్యాడపు ఆగయ్య,సతీష్, కుల పెద్దలు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

కరీంనగర్, ఆగస్టు 10(వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్స్ సంఘ భవనం కరీంనగర్ నందు ఉమ్మడి కరీంనగర్ జిల్లా డ్రైవర్లు సమక్షంలో మొదటి సర్వసభ్య సమావేశం నిర్వహించుకున్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సయ్యద్ హాసమ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి శ్రీ సర్దార్ మంజీత్ సింగ్,అసోసియేట్ అధ్యక్షులు ఈరవేణి పద్మారావు ముదిరాజ్, అడ్వైజర్ అలీమ్ ఖాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె నర్సింగారావు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు భోగె ప్రసాదరావు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీ ఎండి వారీస్ నవాబ్, ప్రధాన కార్యదర్శి కే సంజీవ్ అధ్యక్షతన ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.కొందరు వ్యక్తులు సంఘానికి వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని వారికి సంఘం తరపున క్రమశిక్షణ చర్యలు మరియు 6 సంవత్సరాలు సంఘం నుండి బహిష్కరించాలని ఈ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు.సంఘానికి సభ్యులకు సంబంధించిన పలు సమస్యలను చర్చించి వాటికి అనుగుణంగా తీర్మానాలు ఆమోదించారు. గంగిపల్లి నరసయ్య మున్సిపల్ కార్పొరేషన్ డ్రైవర్ గా పదవీ విరమణ పొందిన సందర్భంగా సంఘం తరపున ఘనంగా సత్కరించి శాలువా మెమొంటోతో పాటుగా పదివేల రూపాయల చెక్కును బహుకరించారు.బి రాము డ్రైవర్ నుండి జూనియర్ సహాయకులుగా ప్రమోషన్ పొందగా సంఘం తరపున ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల,సిరిసిల్ల, పెద్దపల్లి,కరీంనగర్ జిల్లాలకు సంబంధించిన ప్రభుత్వ డ్రైవర్ లు పాల్గొన్నారు.

ఘనంగా ఏఎంసి చైర్మన్ జన్మదిన వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 10 : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి ఎల్లేష్ యాదవ్ తో కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, ఏఎంసి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, నాగుల వంశీ,కౌడ గాని వెంకటేష్, పిట్టల రమేష్,నల్లమోహన్, ధ్యావ మహిపాల్ రెడ్డి, మహమ్మద్ హుస్సేన్, గుంటి జలంధర్,ప్రవీణ్, బోయిని పరుశరాములు, పొత్తూరి మహేందర్, మోగులోజి శ్రీకాంత్, బొజ్జ మహేందర్, తదితరులు ఉన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత .. ఇద్దరి రిమాండ్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 10: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకొని డ్రైవర్ ను అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు ఎస్సై రాజకుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నర్సింగాపూర్ గ్రామం అంబేద్కర్ చౌరస్తా వద్ద TS-02-UA- 9573 ట్రాక్టర్ మరియు YS-02-UD-0040 ట్రాలీ నంబర్లతోగల ట్రాక్టర్ లో ఆదివారం ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక లోడ్ చేసి ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ను అట్టి ఇసుక ట్రాక్టర్ రవాణా ను చేయమని చెప్పిన అతడి ఓనర్ ల పై చట్ట ప్రకారం ప్రకారం కేసు నమోదు చేసి ఇద్దరిని రిమాండ్ కి పంపమైనది. డ్రైవర్ వల్లపూల సాయికుమార్, ట్రాక్టర్ యజమాని పేరుమాండ్ల అజయ్ లను అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు తెలిపారు.ఎవరైనా బోయినపల్లి మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

ఎల్లారెడ్డిపేట మండలంలో రేషన్ కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

పేదవారి ఆత్మ గౌరవానికి ప్రతీక ఈ రేషన్ కార్డు

రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లోని మణికంఠ గార్డెన్స్ లో నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ వెల్లడించారు. వీటి ద్వారా పేదలకు ప్రతి నెల రేషన్ అందుతుందన్నారు. మండలంలో నూతనంగా 1494 కొత్త కార్డులు, ఇప్పటికే ఉన్న కార్డుల్లో 2999 మంది కుటుంబ సభ్యుల పేర్లను అదనంగా నమోదు చేసి అందిస్తున్నామని ఇప్పటి వరకు మొత్తం 20838 రేషన్ కార్డులు ఉన్నాయని వెల్లడించారు.

ప్రజల జీవనంలో రేషన్ కార్డు చాలా ముఖ్యమైన కీలక డాక్యుమెంట్ , ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్ , ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు, ఎల్లారెడ్డిపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సవేరా బేగం, డెప్యూటీ తహసిల్దార్ , స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాస్త్రంలో డాక్టరేట్ సాధించిన చేవెళ్ళ యువతి

చేవెళ్ల... ఆగస్టు 10 (వాయిస్ టుడే) చేవెళ్ల మండలంలోని అల్లవాడ అనుబంధ గ్రామమైన జాలగూడ కు చెందిన యువతి వ్యవసాయ శాస్త్రంలో అమెరికాలోని ఫ్లోరిడా యూనివర్సిటీ నుంచి పిహెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకుంది. అతెల్లి రవీందర్ రెడ్డి, అనిత దంపతుల కుమార్తె అక్షర పదో తరగతి వరకు చేవెళ్లలోని సత్యసాయి గ్రామర్ హైస్కూల్లో చదువుకుంది. హైదరాబాదులో ఇంటర్ పూర్తి చేసి రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న పాలెం వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్ చేసింది. ఉన్నత విద్యను అభ్యసించాలన్న ఉద్దేశంతో మాస్టర్ చేసేందుకు అమెరికాలోని లూథియానా యూనివర్సిటీలో చేరింది. అక్కడ అగ్రికల్చర్ ఎమ్మెస్ పూర్తి చేసుకుని ఫ్లోరిడా యూనివర్సిటీలో పిహెచ్ డి లో చేరిన యువతి దాదాపు నాలుగేళ్లు కష్టపడి డాక్టరేట్ సాధించింది. ఫ్లోరిడా యూనివర్సిటీ నుంచి వ్యవసాయ శాస్త్రంలో డాక్టరేట్ సాధించడం పట్ల ఆమె కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నాగార్జునసాగర్ డ్యాం ఎనిమిది గేట్ల ద్వారా నీటి విడుదల

పర్యాటకుల కొలహలం

నాగార్జునసాగర్. కు ఎగువన్ నుంచి వస్తున్న వరద ప్రవాహం

నాగార్జునసాగర్ ఆగస్టు 10 : నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు ఎగువనున్న శ్రీశైలం జలాశయం నుంచి వరద నీరు వస్తుండడంతో సాగర్ ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టానికి 590 అడుగులకు చేరుకుంది. దాంతో ప్రాజెక్టు అధికారులు ఆదివారం ఉదయం రెండవసారి డ్యాం రెండు గేట్ల ద్వారా నీటిని దిగు కృష్ణకు విడుదల చేశారు. సాయంత్రం ఐదు గంటలకు ఎనిమిది గేట్ల ద్వారా నీటిని విడుదల కొనసాగిస్తున్నారు. ఎగువ కృష్ణ నుండి వచ్చే నీటి వరదను అంచనా వేస్తూ గేట్లను తెరిచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రస్తుత నీటిమట్టం590 అడుగులకు గాను590 అడుగులుగా ఉన్నది. 590అడుగులు టీఎంసీలలో312.0450 కు సమానం. కుడి కాలువకు 6,465 క్యూసెక్కుల్లో ఎడమ కాలువ 7,518 క్యూసెక్కులు ప్రధాన జల విద్యుత్ కేంద్రం 29,394 క్యూసెక్కులు ఎస్ ఎల్ బి సి 1800 మొత్తం నీటి విడుదల 1,10,277 క్యూసెక్కులు, ఎనిమిది క్రస్ట్ గేట్ ల ద్వారా 64,800 క్యూసెక్కులు, శ్రీశైలం నుండి సాగర్ జలాశయానికి నీటి రాక 65,842 క్యూసెక్కులు గా ఉన్నది. **పర్యాటకుల సందడి :** వరస సెలవు దినాలు కావడంతో నాగార్జునసాగర్ కు పర్యాటకులు తాకిడి పెరిగింది. ఆదివారం డ్యామ్ గేట్లు కూడా తెరవడంతో మరింత సందడిగా మారింది. దీంతో బుద్ధవనం లాంచి స్టేషన్ ఎత్తిపోతల అనుపు వ్యాపార సముదాయాలు సందడిగా మారాయి.

నందికొండ మున్సిపాలిటీలో ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం

నాగార్జునసాగర్ ఆగస్టు10: నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల మెరుగుపై అత్యవసర సమావేశం సోమవారం నిర్వహించనున్నారని మున్సిపల్ అధికారులు వెల్లడించారు,మున్సిపల్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం,మధ్యాహ్నం 3:30 గంటలకు మున్సిపల్ కార్యాలయం,లో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల మెరుగుపై అత్యవసర సమావేశం ఏర్పాటు,చేయనున్నారు. ఈ సమావేశానికి పాల్గొననున్న అధికారుల బృందం,ఏ సి ఎల్ బి.సి ఈ ఓ మరియు బృందం,నైస్, ఫౌండేషన్, ప్రతినిధులు,ఎంఎస్ఓ.పెద్దవూర,డి.ఎం హెచ్ ఓ,డిప్యూటీ డి.ఎం.హెచ్ ఓ.డి.సి హెచ్ ఎస్ డి.టి డి ఓ,డి.డబ్ల్యూ.ఓ.తహసీల్దార్,ఎంపి డి ఓ.ఎంసి.డి పిఆర్.ఓ. పాల్గొననునరని వెల్లడించారు.

బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 10: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ చిల్డ్రన్స్ పార్క్ వద్ద సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి ప్రభుత్వం కాలయాపన చేస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి బీసీలకు 42% రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని అన్నారు అమలు చేయకపోతే సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ జిల్లా సెక్రెటరీ సభ్యులు అన్నవరపు కనకయ్య లిక్కి బాలరాజు బ్రహ్మచారి రేపాక శీను జిల్లా కమిటీ సభ్యులు భుఖ్య రమేష్ కొండ బోయిన వెంకటేశ్వర్లు కొండపల్లి శ్రీధర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు హరికృష్ణ మహిళా నాయకురాలు లక్ష్మి సత్య ప్రజానాట్య మండలి జిల్లా

సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ చాటిన సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు

నాగార్జునసాగర్ ఆగస్టు 10 : ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు పట్టణంలో జే ఎం జే ఆధ్వర్యంలో నిర్వహించిన యూత్ ఫెస్టివల్ కార్యక్రమంలో నాగార్జున్ సాగర్ హిల్ కాలనీకి చెందిన సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటి బహుమతిని అందుకున్నారు. ఆగస్టు 8 మరియు 9 తేదీలో కర్నూల్ పట్టణము నందు జె ఎం జెసొసైటీ వారి అధ్వర్యంలో యూత్ ఫెస్ట్ – 2025 ను గణంగా నిర్వహించారు. ఇట్టి బృహత్ కార్యక్రమంలో అనేక విద్యావేత్తలు, తత్వవేత్తలు యువతకు కావలసిన సామాజిక, సాంకేతిక విషయాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివరించారు. దీనిలో భాగంగా మన పాఠశాల నుండి ప్రిన్సిపల్ రెవరెండ్.సిస్టర్ లలితా శ్యామల స్వయంగా మన విద్యార్థులను పాల్గొనచేసి, ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన పలు పోటీల్లో మన విద్యార్థులకు గుర్తింపు పొందుట యే కాక, సాంస్కృతిక కార్యక్రమాల్లో ద్వితీయ బహుమతి పొందినట్లుగా పాఠశాల నిర్వాహకు తెలిపారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు పలువురు ప్రశంశలు, అభినందనలు తెలియజేశారు.